క్లుప్తంగా

వైభవంగా సతివాడమ్మతల్లి పరస



పెందుర్తి: గొరపల్లిలో వెలసిన ఏడు ఊళ్ల గ్రామదేవత సతివాడ మ్మతల్లి పరస శుక్ర వారం ఘనంగా నిర్వ హించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారురు. పసుపు– కుంకుమలు, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తప్పె టగుళ్లు, సాముగరిడీలు, కోలాటాలు సందడిగా సాగాయి. సాయంత్రం పలు సాంస్కృతిక కార్య క్రమాలతో పాటు బుర్రకథ కాలక్షేపం జరిగింది. రంగులరాట్నాలు, వివిధ రకాల ఆటలతో పిల్లలు సందడి చేశారు. సర్పంచ్ గొరపల్లి శ్రీను, వైస్ ఎంపీపీ చిరికి దేముడు, మాజీ సర్పంచ్ బొ బ్బర ముకుందరావు, గొరపల్లి, గంగమ్మపేట, కోట్నివానిపాలెం, గవరపాలెం, కరకవాని పాలెం, సంతపాలెం, గొల్లలపాలెం తదితర ప్రాంతాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించు కున్నారు.

202 మందికి వైద్య పరీక్షలు



జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ అందజేస్తున్న సర్పంచ్ వరలక్ష్మిసీతారామయ్య

పరవాడ: మండలంలోని నాయుడుపాలెం గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వ హించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. డాక్టరు ఎ.రవిరాజ్, డాక్టర్ జె.శ్వేత, డాక్టర్ ఐ.క్రాంతికుమార్, డాక్టర్ ఆర్.వెంకటరావు తది తరులు వైద్య శిబిరంలో పాల్గొన్న 202 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య రోగులకు ఏర్పాట్లను పరిశీలించారు. నోడల్ అధికారి ఎం.డి.రషీద్, ఆరోగ్య విస్తరణాధికారి కె.కృష్ణాజీ, పి.పార్వతి, కె.ధనలక్ష్మి, వెన్నల సత్యనారా యణ, సిబ్బంది పాల్గొన్నారు.

సింహగిరిపై స్వచ్ఛ తీర్థ



సింహగిరిపై శుభ్రం చేస్తున్న సిబ్బంది

సింహాచలం: సింహగిరిపై శుక్రవారం స్వచ్ఛతీర్థ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయాల్లో ఈ నెల 14 నుంచి 21వరకు స్వచ్ఛ తీర్థ కార్య క్రమం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న చెత్తా చెదారాలను తొలగించారు. దేవస్థానం ఈవో శ్రీనివాసమూ ర్తి, ఈఈ శ్రీనివాసరాజు, ఏఈవో పి.నరసింగ రావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణపై హర్షం

సింహాచలం: విజయవాడలో డాక్టర్ బి.ఆర్.అం బేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించడంపై విశాఖ జిల్లా పబ్లిక్‌ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎల్లపు రాం బాబు అడవివరంలో మాట్లాడుతూ ప్రపంచమే ఆశ్చర్యపడేలా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 206 అడుగుల బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని నిర్మించి ఆవిష్కరించడం చాలా గొప్ప విష యమన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మో హన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి దళిత పక్షపాతి అని కొనియాడారు.

ఎలక్ట్రీషియన్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

మహారాణిపేట : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే స్థాపించిన నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ (నేక్) ద్వారా నిరుద్యోగ యువతకు ఎలక్ట్రీషి యన్ కోర్సులో శిక్షణ అందజేస్తున్నట్లు నేక్ అసి స్టెంట్ డైరెక్టర్ ఎన్‌వీఎస్ఎస్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) పథకం కింద ఉచిత శిక్షణ, ఉపాధి నిమిత్తం నేరుగా అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. దీనికి పది పాసైన వారు అర్హులని, ఈ శిక్షణ రెండు మాసాలు ఉంటుందన్నారు. శిక్షణ అనం తరం ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పిస్తామ న్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 8309059974 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

ఎంపీపీ బోకం సూర్యకుమారి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎంపీపీ బోకం సూర్యకుమారి

సబ్బవరం: మండలంలోని అన్ని గ్రామాల అభివృ ద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీపీ బోకం సూర్యకుమారి సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఎంపీపీ సూర్యకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రాథమిక అవసరాలను గుర్తించి తగిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళి కలు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అధికా రులు, సర్పంచ్‌ల సమన్వయంతో సమావేశాలు నిర్వహించి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచిం చారు. అనంతరం చెత్త బుట్టలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. సమావేశంలో ఎంపీ డీవో రమేష్ నాయుడు, ఈవోఆర్డీ మహేశ్, సర్పం చ్‌ల సంఘం అధ్యక్షుడు మోపాడ అప్పారావు, సర్పంచ్లు, ఎంపీటీసీలు దెడ్డం ప్రసాదరావు, ఎస్. నారాయణమూర్తి, వడ్డాది అప్పలరాజు, కర్రి అప్పారావు,గొర్లి చైతన్య, శరగడం రాము, శీరం అప్పలరాజు, శంకరావు, పడాల శ్రీను, బైలపూడి దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల విజేత ముత్యాలమ్మపాలెం



హోరాహోరీగా తలపడుతున్న జట్లు



వాలీబాల్ విజేత జట్టుతో నిర్వాహకులు

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్రా' మండల స్థాయి పోటీలు

అగనంపూడి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాల్లో భాగంగా పరవాడ మండల స్థాయి వాలీబాల్ పోటీలు 79వ వార్డు లంకెలపాలెంలో హోరాహో రీగా సాగాయి. మహిళలు, పురుషుల విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో మండలంలోని 14 గ్రామ సచివాలయాల నుంచి క్రీడా జట్లు పాల్గొన్నాయి. పురుషుల విభాగంలో ముత్యాలమ్మపాలెం, తానాం–2 (భరణికం) జట్లు తలపడ్డాయి. వీటిలో ముత్యాలమ్మపాలెం విజేతగా నిలిచి పెందుర్తి నియోజకవర్గ పోటీలకు ఎంపికైంది. ఎంపీడీవో హేమసుందరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల ప్రతిభాపాటవాలను వెలి కితీసే లక్ష్యంతో నిర్వహిస్తున్న పోటీల్లో క్రీడాకా రులు స్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. లంకె లపాలెం హైస్కూల్ హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) జిల్లా కార్యదర్శి ఎం.వి.నాగేశ్వరరావు, ఆడుదాం ఆంధ్రా మండల కో–ఆర్డినేటర్ లోవరాజు, ఫిజికల్ డైరెక్టర్లు బి.అ న్నాజీరావు, తులసీ సత్యవతి, ఎస్.వి.రమణ, శ్రీదేవి, షమాభాను, దేవి, అమ్మాజీ, గ్రౌండ్ ఇన్‌చార్జ్ ప్రసన్నకుమార్, సచివాలయ కార్యద ర్శులు పాల్గొన్నారు.

అప్పన్నకు ఘనంగా ఆర్జిత సేవలు



తలంబ్రాల ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శుక్రవారం ఆర్జిత సేవలు ఘనంగా జరిగాయి. ఉదయం 9.30 నుంచి నిత్యకల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై అదిష్ఠింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో కల్యాణం వైభవం గా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు. అలాగే స్వామివారి సహస్ర నామార్చన విశేషంగా నిర్వ హించారు. 1001 నామాలతో స్వామికి తులసి పూజ చేశారు.

9 మద్యం సీసాల స్వాధీనం

పరవాడ: మండలంలోని దేశపాత్రునిపాలెం గ్రామంలో ఓ పాన్ షాప్‌పై పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. పాన్ షాపులో అక్రమంగా మద్యం నిల్వ ఉందన్న సమాచారంతో దాడిచేసి 180 ఎంఎల్ 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకు న్నారు. అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన సీహెచ్ అప్పారావుపై కేసు నమోదు చేసినట్టు సీఐ బాలసూ ర్యారావు తెలిపారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

పెందుర్తి: మండలంలోని చీమలాపల్లి దరి ఆర్ ఆర్‌వీ పురం మీనాక్షి కల్యాణ మండపం వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పెంటకోట సంతోషి కేజీహె చ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిం ది. భర్త వెంకట అప్పారావుతో కలిసి గుల్లేపల్లి నుం చి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పెందుర్తి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా సహస్ర దీపాలంకరణ



ప్రత్యేక పూజలు అందుకున్న సీతారాములు



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

ఎంవీపీకాలనీ: అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకుని టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్, విశాఖ ధార్మిక సలహా మండలి, విశాఖ సాగర దీపోత్సవ కమిటీ, వైదిక విజ్ఞాన విపంచి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం కొనసాగాయి. ఎంవీపీకాలనీలోని టీటీడీ కల్యాణ మండపం వేదికగా సీతారాములకు సహస్ర దీపా లంకరణ చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా ఈకార్యక్రమం జరిగింది. సీతారా మలక్ష్మణ ఆంజనేయ స్వామికి ప్రత్యేక హారతిని కనువిందుగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు అలరించాయి.

వేమన పద్యం అజరామరం



వేమన చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆచార్యులు, అతిథులు

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రజాకవి వేమన జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అతిథులు వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి తెలుగు శాఖాధ్యక్షుడు ఆచార్య జర్ర అప్పారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి.క న్నయ్య మాట్లాడుతూ సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలపై వేమన అక్షరాయుధంతో చైతన్యం కలిగించా రన్నారు. మానవ జీవన విధానాన్ని ఆయన పద్యాలు ప్రతి కోణంలోనూ స్పృశించాయని.. అందుకే వేమన ప్రజాకవిగా పేరుగాంచారన్నారు. తెలుగు విభాగ సీనియర్ ఆచార్యుడు ఆచార్య జి.యోహాన్ బాబు మాట్లాడుతూ వేమన పద్యాలు క్లుప్తం గా ఉన్నప్పటికీ.. అందులోని భావార్థం చాలా విస్తృతమైనదన్నారు. ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లా డుతూ జానపద సాహిత్యాన్ని ఆదరిం చినట్లు.. వేమన సాహిత్యాన్ని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. తెలుగు సాహి త్యంలో ఆయన పద్యాలు అజరామ రంగా నిలిచిపోయాయన్నారు.

నేరస్తులకు సహకరించడమూ నేరమే..

- క్రైం సీఐ సూర్యనారాయణ
- సెల్ ఫోన్ సర్వీసెస్, బైక్ మెకానిక్‌లకు అవగాహన



మాట్లాడుతున్న క్రైం సీఐ సూర్యనారాయణ

అక్కిరెడ్డిపాలెం: నేరస్తులకు సహకరించడం కూడా నేరమే అవుతుందని గాజువాక క్రైం సీఐ టి.సూర్య నారాయణ అన్నారు. ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెల్ ఫోన్ సర్వీసింగ్ నిర్వాహకులకు, బైక్ మెకానిక్‌లకు, స్క్రాప్ దుకాణ దారులకు గాజువాక క్రైం పోలీస్ అధికారులు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గాజువాక పోలీస్ స్టేషన్ వద్ద గల ఓ కల్యాణమండపంలో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. దొంగలు చోరీ చేసిన సెల్ ఫోన్ లాక్ ఓపెన్ చేసేందుకు, సాఫ్ట్‌వేర్ మార్పులకు సెల్ ఫోన్ సర్వీసింగ్ సెంటర్లను ఆశ్రయిస్తుంటా రని, వారికి సహకరించడం నేరమని తెలిపారు. అలా ఎవరైనా వస్తే తమకు సమాచారం అందిం చాలని తెలిపారు. ఇటీవల ఖరీదైన ద్విచక్ర వాహ నాలు చోరీకి గురవుతున్నాయని, ఆ బైకుల్లో పార్టులు మార్చేందుకు మెకానిక్‌లను ఆశ్రయి స్తారని చెప్పారు. అలా దొంగతనం చేసి మెకానిక్‌ల వద్దకు తీసుకువచ్చే వాహనాల సమాచారాన్ని తెలి యజేయాలన్నారు. స్క్రాప్ దుకాణదారులు కూడా వాహనాల విడిభాగాలు కొనేముందు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. గాజువాక క్రైం ఎస్ఐ ఎ.మన్మథరావు, దువ్వాడ ఎస్ఐ కాళిదాసు, స్టీల్ ప్లాంట్ ఎస్ఐ రుక్మాంగదరావు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



సాయి రామకృష్ణ మృతదేహం

అక్కిరెడ్డిపాలెం: ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గాజువాకలోని ఓ ప్రైవేట్ హాస్ట ల్‌లో చోటు చేసుకుంది. గాజువాక సీఐ ఎల్.భాస్కరరావు శుక్రవారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గుం టూరు జిల్లా గార్లపాడుకు చెందిన ఎస్.సాయి రామకృష్ణ (26) ఫుడ్ డెలివరీ బాయ్‌గా పని చేస్తూ గాజువా కలోని చైతన్యనగర్‌లో ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఇటీవల సాయి రామకృష్ణ తం డ్రి నాగేశ్వరరావు గాజు వాకకు వచ్చి కుమా రుడిని పండగకు రమ్మని పిలిచి, స్వగ్రామం వెళ్లిపో యారు. తర్వాత హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు, ప్రైవేట్ ఉద్యోగులు అందరూ పండగకు వారి ఊళ్లకు వెళ్లినా.. సాయి రామకృష్ణ మాత్రం ఒక్కడే హాస్ట ల్‌లోని తన గదిలో ఉండిపోయాడు. పండగకు ఊళ్లకు వెళ్లి శుక్రవారం తిరిగి వచ్చిన సాయి రామకృష్ణ రూం మేట్స్, తలుపులు కొట్టినా తెరవకపో వడంతో హాస్టల్ నిర్వాహకులకు తెలి పారు. వారు వచ్చి తలుపులు బలవం తంగా తెరిచి చూడగా గదిలో రామకృ ష్ణ ఫ్యానుకు ఉరి వేసుకుని, వేలాడుతూ ఉన్నాడు. గాజువాక పోలీసులకు సమాచారం అందించడం తో వారు సంఘటనా స్థలానికి చేరుకుని, వివ రాలు సేకరించారు. మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని సీఐ ఎల్.భాస్కర రావు తెలిపారు. ఉరి వేసుకుని 2, 3 రోజులు అయి ఉంటుందని పోలీసులు తెలియజేస్తున్నారు. మన స్థాపంతోనా, ఇతరత్రా కారణాల వల్ల ఆత్మహ త్యకు పాల్పడ్డాడా అనేది తెలియాల్సి ఉంది. కుటుంబ సభ్యులు వస్తే కానీ పూర్తి వివరాలు తెలి యవని పోలీసులు తెలిపారు.

ఎన్‌జేసీఎస్ సమావేశం నేడు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికులకు చెందిన జాతీయ ఉక్కు సంయుక్త కౌన్సిల్ (ఎన్‌జేసీఎస్) సమావేశం శని వారం నిర్వహించనున్నారు. న్యూఢి ల్లీలో జరగనున్న ఈ సమావేశానికి ఎన్‌జేసీఎస్ పూర్తి కమిటీ సభ్యులకు ఆహ్వానం అందింది. 2021 అక్టోబర్ 22న జరిగిన ఎన్‌జేసీఎస్ సమావేశం లో కార్మికులకు కొత్త వేతనాలపై ఎం వోయూ జరిగింది. ఆ ఎంవోయూ లోనే ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికు లకు కనీసం కొత్త బేసిక్, డీఏలు కూడా అమలు కాలేదు. జాతీయ నాయకులు విశాఖ ఉక్కు కార్మికులకు నూతన వేతనాల అమలుకు పట్టుబడ తారని కార్మికులు ఆశలు పెట్టు కున్నారు. ఈ సమావేశం సారాంశాన్ని బట్టి ఈ నెల 29, 30 తేదీల్లో జరిగే సమ్మె ఆధారపడి ఉంటుందని కార్మిక నాయకులు భావిస్తున్నారు.

కులగణనకు సహకరించండి



పరవాడలో ఇంటింటి సర్వేలో పాల్గొన్న ఎంపీడీవో హేమసుందర్రావు



వాడచీపురుపల్లిలో కులగణన చేపట్టిన సచివాలయ ఉద్యోగులు

పరవాడ: మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో కుల గణన కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. పరవాడ గ్రామ సచివాలయం పరిధిలో చేపట్టిన కుల గణనను ఎంపీడీవో హేమ సుందర్రావు ప్రారంభించారు. ఈ నెల 28 వరకు గణన కొనసాగుతుందన్నారు. ఇళ్ల వద్ద అందుబా టులో లేని వారికి ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 2 వరకు సచివాలయాల్లో నమోదుకు అవకాశం కలి ్పంచామన్నారు.ప్రజలు సహకరించాలని కోరారు. శుక్రవారం మండలంలోని 75 క్లస్టర్లలో సర్వే ప్రారంభమైనట్టు ఎంపీడీవో చెప్పారు. పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

- వాడచీపురుపల్లి గ్రామంలో కుల గణనను పం చాయతీ కార్యదర్శి మురళీధర్ పట్నాయక్ ప్రారం భించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇంటిం టి సర్వే నిర్వహించి వివరాలు నమోదు చేశారు.

అభివృద్ధి చెందిన భారత్ ప్రధాని మోదీ కల



ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేస్తున్న రామునాయుడు

సబ్బవరం: అన్ని రంగాల్లో భారతదేశాన్ని అగ్రపథాన నిలపడమే ప్రధాన నరేంద్ర మోదీ కల అని, దాన్ని సాధించడం కోసం ప్రతి ఒక్కరూ ఆయ నకు మద్దతుగా నిలవాలని బీజేపీ పెందుర్తి నియో జకవర్గ కన్వీనర్ గొర్లి రామునాయుడు పిలుపుని చ్చారు. మండలంలోని తవ్వవానిపాలెం, అమృత పురం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజలతో సమావేశమై వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నిర్వ హించిన గ్రామ సభలో ఆయన కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిం చారు. కుటుంబాలు వ్యక్తిగతంగా అభివృద్ధి చెం దడం ద్వారా గ్రామాలు, మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలు ప్రగతి పథంలో పయణించి దేశాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, ప్రజాప్ర తినిధులు, అధికారులు పాల్గొన్నారు.

డ్రైవర్ల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి

డిప్యూటీ సీటీఎం సత్యనారాయణ



గ్యారేజీ సిబ్బందితో మాట్లాడుతున్న సీటీఎం సత్యనారాయణ, డిపో మేనేజర్ రాజశేఖర్

గోపాలపట్నం: డిపోలో బస్సుల నిర్వహణకు సం బంధించి డ్రైవర్ల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని డిప్యూటీ సీటీఎం జి. సత్యనారాయణ అన్నారు. భద్రత మాసోత్సవాల్లో భాగంగా సింహాచలం ఆర్టీసీ డిపోలో శుక్రవారం మెయింటెనెన్స్ డే నిర్వహిం చారు. గ్యారేజీ సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. బస్సుల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీ లిస్తూ ఉండాలన్నారు. పనిలో ఒకరికి ఒకరు సహాయపడాలని సూచించారు. చందనోత్సవం, గిరి ప్రదర్శన వంటి ఉత్సవాల్లో ఫ్రీ బస్సులు ఇబ్బం దులు లేకుండా సర్వీలు అందించినందుకు అభినం దించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ కె. రాజశే ఖర్, ఏఎం(ట్రాఫిక్) సాయి తులసి, సూపరింటెం డెంట్ (మెకానికల్) కొండలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ల్యాండ్ ఫిల్ పనులు ఆపాలని నిరసన



తాడి వార్డు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ప్రజలు, నాయకులు

పరవాడ: తాడి సమీపంలో నిర్మిస్తున్న ల్యాండ్ ఫిల్‌ను వెంటనే నిలిపివేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. తాడి వార్డు కార్యాలయం ఎదుట శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రజలు ఆం దోళనకు దిగారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ సర్వే నంబరు 116లో 50 ఎకరాల్లో నిర్మిస్తున్న ల్యాండ్ ఫిల్ వల్ల మరింత కాలుష్యం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే తాడి గ్రామ ప్రజలు కాలుష్య కోరల్లో చిక్కుకొని విలవిల్లాడుతున్నారన్నారు. ప్రజలకి చ్చిన హామీ మేరకు తాడి గ్రామాన్ని సురక్షిత ప్రాం తానికి తరలించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. పైల కృష్ణ , పైడిరాజు, రమణ, అప్పలరాజు తదిత రులు పాల్గొన్నారు.

ఇస్కాన్‌లో 'వేదవ్యాస ప్రియస్వామి మహరాజ్'

భగవద్గీతలోని భక్తియోగంపై అనుగ్రహ భాషణం

కొమ్మాది: సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా ప్రపం చవ్యాప్తంగా పర్యటిస్తున్న వేదవ్యాస ప్రియస్వామి మహరాజ్ శుక్రవారం సాగర్‌నగర్‌లోని ఇస్కాన్ టెం పుల్‌కు విచ్చేశారు. స్వామీజీకి ఇస్కాన్ అధ్యక్షుడు సాంబదాస్ ప్రభూజీ, మాతాజీ నితాయి సేవిని భక్త బృదంతో కలసి సాదర స్వాగతం పలికారు. శ్రీకృష్ణు డికి నిజమైన భక్తునిగా ఉండటం ఎలా, శ్రీ కృష్ణుడు ఏవిధమైన భక్తులతో ప్రియంగా ఉంటారనే అంశా లను భగవద్గీతలోని భక్తి యోగం నుంచి ఆయన విశ దీకరించారు. భక్తులకు ఉండవలసిన లక్షణాలపై ఆయన అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం మం దిరంలోని రాధాకృష్ణులకు, సుభద్ర, బలభద్ర జగ న్నాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్య క్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.